# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం  కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

"ఒసేయ్ రాక్షసీ! కాఫీ తెమ్మని అరగంట నుంచీ అరుస్తుంటే ఎక్కడ చచ్చావే?"

అరవడం అత్తగార్ల హక్కు అని నమ్మే శాంతమ్మ తెల్లవారుఝాము ఐదుగంటలకే మంచంమీద దొర్లుతూ అరుపుల కార్యక్రమం మొదలుపెట్టింది.

ప్రక్క గదిలో నిద్రపోతున్న మనవడు బబ్లూ ఆ రంకెలకు ఉలిక్కిపడి కళ్లు తెరిచి అంతలోనే భయంతో కళ్ళు మూసుకున్నాడు. అర్ధరాత్రి వరకూ ఆఫీసు ఫైళ్ళతో కుస్తీ పట్టి అప్పుడే మూగన్నుగా నిద్రపోతున్న కొడుకు గోపాల్ విసుక్కున్నాడు. హాలులో సోఫాలో శయనిస్తున్న శాంతమ్మ భర్త ఈశ్వర్రావు మాత్రం ఆ అరుపులు విని ఏమీ అనుకోలేదు. ఏదైనా అనుకోడానిక్కూడా ఆయనకు భార్య అనుమతి కావాలి మరి!

శాంతమ్మ ఆగ్రహానికి గురి అయిన కోడలు వందన కాఫీ చేస్తుండగా పాలు విరిగిపోవడంతో కిచెన్‌లో కంగారు పడుతోంది.

క్షణక్షణానికీ అత్తగారి అరుపులు శృతిమించుతున్నాయి.

తను కాపురానికి వచ్చిన మర్నాటి నుంచీ పదే

## రిటైర్మెంట్

**- చంపక్**



ళ్ళుగా అత్తగారి అరుపుల సుత్తి... ఎంత సహనంగా వుంటున్నా, గొడ్డు చాకిరీ చేస్తున్నా గుర్తింపులేదు. మెప్పు, మన్ననా లేనేలేవు. ఎప్పుడూ తిట్లు తిట్లు. అత్త చచ్చేదాకా తన గది ఇంతేనా? ఆమె చచ్చేదెప్పుడు? తను సుఖపడేదెప్పుడు?

వీల్లేదు. ఈలోగా ఏదో ఒకటి చేయాలి. వందన హృదయంలో ఏదో నిర్ణయం రూపుదిద్దుకుంటూ ఉండగా-

"ఒసేయ్ ఎక్కడ చచ్చావే!"

మళ్లీ గర్జన!

***

ప్రక్క గదిలో మంచంమీద దొర్లుతున్న గోపాల్ అసహనంగా ఆలోచిస్తున్నాడు. ఎంతో మంచి అమ్మ మంచి అత్తగా ఉండలేకపోతోంది. తప్పేమీ లేకపోయినా కోడలి మీద కారాలూ, మిరియాలూ నూరుతోంది. భార్య తరపున మాట్లాడితే చాలు తన మీద కూడా విరుచుకుపడుతోంది.

పెళ్లయిన ఈ పదేళ్ళ కాలంలో తను భార్యతో కలసి సినిమాకు వెళ్లిందే లేదు. ఏదో సమస్య లేవదీసి ఎప్పటికప్పుడు తమ సినిమా ప్రోగ్రాం రద్దు చేయిస్తూ వచ్చింది. భార్యతో పార్టీలు, షికార్లు కలల్లోనే!

అమ్మ-తలనొప్పి అయితే చెల్లి-మలేరియా!

పెళ్లికాక ముందు ఎంతో వినయంగా, ప్రేమగా ఉండే చెల్లెలు ఇప్పుడు ఇంటిలో అడుగు పెట్టిందంటే చాలు అందరికీ చలి జ్వరమే. మహరాణిలాగా పెత్తనం చెలాయిస్తుంది. కాపురం ఎలా వెలగబెడుతున్నదోగానీ కొత్త సినిమా విడుదల అయిందంటే చాలు మొగుడ్ని ఆ పల్లెలోనే వదిలేసి కొడుకు డింగూతోవచ్చి పడుతుంది. టిక్కెట్లు దొరక్కపోతే బ్లాక్‌లో ఎంత రేటుకైనా కొని తల్లీ కూతురు, డింగూ సినిమాకు పోతారు.

డింగూ ఒక మినియేచర్ బకాసురుడు. ఎప్పుడూ తిట్టడం అమ్మ అలవాటు అయితే ఎప్పుడూ ఏదో తింటూ ఉండడం వీడి అలవాటు. చెల్లి పెళ్లి అయ్యాక కొత్త అలవాటు- నాన్‌వెజ్ లేకపోతే ముద్ద దిగకపోవడం. అది వచ్చిందంటే చాలు ఏ రోజు ఏ స్పెషల్స్ చేయాలో, ఏ కూరలు నైవేద్యం పెట్టాలో ఆర్డర్ వేస్తుంది అమ్మ.

దానా దీనా చెల్లి రాకవల్ల నెలనెలా రెండువేలు అదనపు ఖర్చు. అందుకు అప్పులు. నాన్న పెన్షన్ నుంచి ఇంటి ఖర్చు కోసం ఒక్క పైసా కూడా విదల్చరు. ఎన్నాళ్ళీ నరకం?

మంచంమీద దొర్లుతున్న గోపాల్ ఏదో నిశ్చయానికి వచ్చినట్లు నిశ్చలంగా ఉండిపోయాడు.

***

నాయనమ్మ అరుపులతో మెలుకువ వచ్చినా కళ్ళు మూసుకుని మంచం మీద దొర్లుతున్న బబ్లూ కూడా ఆలోచిస్తున్నాడు. వాడికీ కోపంగానే వుంది. వాడికీ సమస్యలున్నాయి. అవన్నీ డింగూగాడివల్లనే. బబ్లూకి కూడా నాన్‌వెజ్ మహా ఇష్టం. అయితే ఇష్టమైన కూరని అబ్బురంగా ప్రక్కన పెట్టుకుని చిట్టచివర తృప్తిగా తినడం వాడికి అలవాటు. డింగూ అలా కాదు. ఆబగా కూర అంతా ముందే ఖాళీ చేసేసి ఇంకా ఇంకా కావాలి అనే రకం. డింగూ కూర కావాలంటే చాలు నాయనమ్మ వచ్చేసి బబ్లూ ప్లేటులోని కూర తీసి డింగూగాడి ప్లేటులో వేసేస్తుంది. దాంతో బబ్లూకి కడుపు మంట.

ఒక బాలుని హక్కుని తీవ్రంగా కాలరాస్తున్న నాయనమ్మ దాష్టికం గురించి బాల కార్మికుల విముక్తి కోసం, బాలల హక్కుల కోసం పరితపిస్తున్న చంద్రబాబునాయుడికి ఉత్తరం రాసేద్దామన్నంత కోపం వస్తుంది వాడికి. డింగూగాడి టెంక మీద నాలుగు జెల్లలు లాగుదామనీ అనిపిస్తుంది. కానీ అలా చేస్తే అమ్మో ఇంకేమన్నా వుందా?

డింగూ డాబా ఎగిరిపోయేట్లు ఏడుస్తాడు. కింద పడి దొర్లుతాడు. గ్లాసులు విసిరేసి కప్పు సాసర్లు భళ్ళుమనిపిస్తాడు. అందరూ బ్రతిమాలి వాడి అలక తీరుస్తారు. తనే కనుక అలా అల్లరి చేస్తే అందరూ కలసి తననే తంతారు. ఎందుకీ వివక్ష? ఎంతకాలం?

మంచంమీద దొర్లుతున్న వాడి బుల్లి హృదయం కుతకుత ఉడికిపోతోంది.

***

పిల్లిలాగా గదిలోకి వచ్చిన కోడల్ని చూస్తూనే "ఏదే కాఫీ?" అరిచింది శాంతమ్మ.

"పాలు విరిగిపోయాయి అత్తయ్యా!"

"సెంటర్‌కెళ్లి పాలు తెచ్చుకో. అదీ నేనే చెప్పాలా?"

"నాకు చేతినిండా పని. మామగార్ని పంపి పాలు తెప్పించండి."

ఎప్పుడూ నోరెత్తని కోడలు ఇప్పుడు నోరు తెరవగానే నిర్ఘాంతపోయింది శాంతమ్మ. దిగ్గున లేచి కూర్చుంటూ "ఏం కూశావే? మామగారు పాలు తేవాలా?" గాండ్రించింది.

"మామగారు రిటైర్ అయితేనేం? మనిషి కాదా? కాళ్ళు లేవా? మీ అబ్బాయి రాత్రంతా ఆఫీసు ఫైళ్ళతో కుస్తీ పట్టి ఇప్పుడే పడుకున్నారు. ఆయన్ని లేపడం భావ్యం కాదు."

పిల్లిలా గదిలోకొచ్చిన కోడలు పులిలాగా వెళ్లిపోయింది.

శాంతమ్మకు షాక్! షాక్!

ప్రక్క గదిలో మంచం మీద దొర్లుతున్న గోపాల్



## సూపర్‌హిట్

ఓ నిర్మాతను అడిగాడు ఓ విలేకరి.

"మీ చిత్రం ఘోరంగా ఫ్లాపవడానికి కారణం?"


"ఏముంది. మా చిత్రం బాక్సాఫీస్ హిట్, ఫుల్ యాక్షన్ థ్రిల్లర్, హౌస్‌ఫుల్ కలెక్షన్స్ అని విపరీతమైన పబ్లిసిటీ ఇచ్చాం. అదే కొంప ముంచింది. హౌస్‌ఫుల్ కలెక్షన్స్ కదా, టిక్కెట్స్ ఏం దొరుకుతాయని ఎవరూ రాలేదు" విచారంగా చెప్పాడు ఆ నిర్మాత.

## గాభరా


"నా మాటంటే మావారికి లెక్క లేకుండాను, అస్సలు భయం లేకుండా పోతోందే మోనని గాభరాగా వుందే" అంది చందన.

"ఇప్పుడేం జరిగింది?" అడిగింది వందన.

"నేను మాట్లాడుతుంటే ధైర్యంగా, నిర్భయంగా నాకు ఎదురుగా నిల్చుంటున్నారు" చెప్పింది గుడ్లనీరు కుక్కుకుంటూ చందన.



**- టి.వి.ఎస్.బాబు**
(తెనాలి)



బబ్లూ ఈ సంభాషణ వింటూనే పొంగిపోయారు. ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూసిన శుభతరుణం హఠాత్తుగా ఎదుట నిలిచి హలో అని పలకరించి నంత సంబరంగా వుంది వాళ్ళకి.

ఈశ్వరరావు లేచి స్వంత డబ్బుతో పాలు కొని తెచ్చాకనే కాఫీ!

ఈ పరిణామంపట్ల శాంతమ్మకు చిటపటగానే వుంది. కోడలు కూడా కాఫీ తాగుతుంటే ఇంక ఉండ బట్టలేక "మామగారు స్వంత డబ్బుతో తెచ్చిన పాలతో చేసిన కాఫీ గుటుకూ గుటుకూ మింగడానికి సిగ్గులేదుటే? ఆ పాలకు డబ్బులిచ్చి మరీ కాఫీ తాగు" అంది ఉక్రోషంగా.

తాగుతున్న కాఫీ అలాగే వదిలేసింది వందన. నైతిక విజయం సాధించినట్టు శాంతమ్మ ఆ క్షణాన పొంగి పోయినా తనెంత పొరబడిందో మరో గంటకుగానీ ఆమెకు అర్థంకాలేదు. గడియారం ఎనిమిది కొడుతూ ఉండగా ఆమె కాళ్ళవద్దకు టిఫిన్ రావాలి. కానీ ఆ రోజు టిఫిన్ రాలేదు రెండుసార్లు అరిచినా. డైనింగ్ రూమ్‌లోకి తొంగి చూసింది. కొడుకూ కోడలూ, మనవడూ టిఫిన్ తింటున్నారు.

"ఏమే... అత్తగార్ని నేనొకదాన్నిక్కడ అఘోరిం చినా నాకు పెట్టకుండా మీ మటుకు మీరు టిఫిన్ తినే స్తున్నారా?" ఖంగుమంది శాంతమ్మ.

పూర్వంలాగా వందన బెదిరిపోలేదు.

"ఏ టిఫిన్ కావాలో మామగారు చెప్పలేదత్తయ్యా. టిఫిన్‌కి కావాల్సిన సరుకులూ తెచ్చి పెట్టలేదు!"

'ఇకపై మీ తిండికి కావలసిన సరుకులు మీరే తెచ్చుకోవాలి' అన్న ధోరణిలో చెప్పింది ఆమె.

అక్కడ కొడుకు ఉండడంతో తమాయించుకుంది గానీ లేకుంటే కోడలి చెంప వాయించేసేది శాంతమ్మ. అక్కడికీ ఉక్రోషం పట్టలేక "విన్నావురా నీ పెళ్ళాం ఏం కూసిందో" ఆగ్రహం వెళ్ళగక్కింది.

"అమ్మా! ఆఫీస్ ఇన్‌స్పెక్షన్. క్షణం తీరికలేదు నాకు. రగడ చేయకు" విసుగ్గా లేచి ఆఫీసుకి వెళ్ళిపో యాడు గోపాల్.

కుట్ర! ఇదంతా ఏదో భయంకరమైన కుట్ర! ఆక్రో శించింది శాంతమ్మ.

భయపడేవారిని మరింత గజగజలాడించవచ్చు. కానీ బెదరని వాళ్లతో పెట్టుకుంటే పరిస్థితి విషమిస్తుం దని ఆమెకూ తెలుసు. అదీకాక రేపు కొత్త సినిమా. అమ్మాయి వస్తుంది. ఇప్పుడు కోడలితో విరోధం పెట్టుకుంటే రేపు సినిమా ప్రోగ్రాంకి ముప్పు.

మౌనంగా కిచెన్‌లోకి వెళ్లింది శాంతమ్మ. అక్కడ తన టిఫిన్ వుంది.

అత్తమామల భోజనం అయ్యాక తను భోజనం చేసే వందన ఈసారి వాళ్ళతోపాటు కూర్చుంది. శాంతమ్మ మాట్లాడలేదుగానీ ఆమె పర్మిషన్‌తో మామగారు-

"మీ అత్తది ప్రథమ కోపం. దాన్ని పట్టించుకో కమ్మా. రేపు అమ్మాయి వస్తుంది. బొబ్బట్లు చెయ్యి. పప్పుచారు, ఉప్పు చేప దానికిష్టం. సాయంకాలం పకోడి, మిరపబజ్జీలు..." మెనూ చెప్పాడు.

"సరుకులు తెచ్చిపెడితే మీరు కోరినవన్నీ చేస్తాను మామయ్యా. అందులో ఒక్క ముక్కా మేము ముట్టుకోం. అంతా మీకే పెడతాను" వందనంగానే అంటించింది వందన అత్తగారివైపు ఓరగా చూస్తూ.

ఈశ్వర్రావు ముఖం ముడుచుకున్నాడు.

ఆడబడుచు రాకవల్ల ఖర్చులెంత అవుతున్నాయో, అప్పులు ఎలా పెరుగుతున్నాయో, బబ్లూకి భవిష్య త్తులో ఎంతలేసి ఫీజులు కట్టి చదివించాలో... లెక్క లన్నీ మృదువుగానే వివరించి "అప్పులు తీర్చడా నికీ, బబ్లూ భవిష్యత్తు కోసమూ నెలనెలా వెయ్యి రూపాయలు మినహాయించి మీరే బడ్జెట్ వేయండి మామయ్యా. ఆ బడ్జెట్‌లోనే అందరమూ సర్దుకు పోదాం" దృఢంగానే చెప్పింది వందన.

ఈశ్వర్రావు సమాధానం చెప్పలేకపోయాడు. తాత్కాలికంగా శాంతమ్మ తల వంచినా రెండురో జులు గడిచాక ఆమెవల్లకాలేదు. ఆమె నోరు లేచింది. కోడలి నోరూ లేచింది. ఆమె చెయ్యి ఎత్తింది. కోడలూ చెయ్యి ఎత్తింది.

★★★

పెట్టీ బేడాతో గుమ్మంలో ప్రత్యక్షమైన ఈశ్వర్రావు దంపతుల్ని చూసి రామయ్య అవాక్కయ్యాడు. చొరవగా లోనికొచ్చి-

అబ్బాయి కృతఘ్నత, కోడలి రాక్షసత్వం గురించి అరగంట అనర్గళంగా ఉపన్యసించి చివరకు "వాళ్ళు మమ్మల్ని ఇంట్లోంచి తగిలేశారు. నువ్వే వాళ్ళకి బుద్ధిచెప్పి మళ్ళీ మమ్మల్ని ఆ ఇంటిలో చేర్చాలిరా. అంతవరకూ మేము మీ ఇంట్లోనే వుంటాం" ముక్తా యించాడు ఈశ్వర్రావు.

వాళ్ళని సోఫాలో కూర్చోబెట్టి పర్మిషన్ కోసం కాబోలు రామయ్య కిచెన్‌లోకి వెళ్లి కోడలు లక్ష్మికి పరిస్థితి వివరించాడు.

ఎక్కడకు వెళ్లినా గోడకు చెవి ఆనించడం శాంతమ్మ అలవాటు.


'హయ్యో! ఇక్కడా కోడలి పెత్తనం కాబోలు' అని నోరు నొక్కుకుంది.

లక్ష్మి ఉదారంగా అంగీకరించి ఈశ్వర్రావు దంపతు లకు ఒక గది ఏర్పాటు చేసింది.

రెండు రోజుల పాటు ఆ ఇంటి పరి స్థితి గమనించాక-

రామయ్య ఆ ఇంటికి యజమానా? నౌకరా? అర్థం కాలేదు శాంత మ్మకు.


ఎందుకంటే తెల్ల వారకుండానే లేచి సెంటర్‌కు వెళ్లి పాల ప్యాకెట్ తేవడం,





# మాయమైన పెయింటింగ్స్

తాజాగా ఇటీవల హైదరాబాద్ లోని ఓ ఎగ్జిబిషన్‌లో ప్రముఖ చిత్రకా రుడు హుస్సేన్ తన పెయింటింగ్స్‌ని పోగొ ట్టుకున్న విషయం మనందరికీ తెలిసిందే. నగలు, డబ్బులాంటివి దోచుకున్నారంటే అర్థం వుంది. పెయింటింగ్స్‌ను దొంగిలిం చారంటే... ఇలాంటి సంఘటన అప్పట్లో జర్మనీలో జరిగింది. 19వ శతాబ్దంలో జర్మ నీలో ఓ ఆర్ట్ గ్యాలరీలో ఆకస్మికంగా దాడి జరిగి విలువైన పెయింటింగ్స్ పోయాయి. 1840–1843 కాలంనాటి పెయింటింగ్స్ అవి. అయితే ఇన్స్యూరెన్స్ చేసి ఉండడంవ లన డబ్బు ఎగ్జిబిషన్ సంస్థకు అందింది. ఇక నుండి ఇలాంటి పెయింటింగ్ ఎగ్జిబి షన్ వున్నప్పుడు సెక్యూరిటీ కెమె రాలు ఏర్పాటు చేస్తే బావుం టుంది.

– శశి







## తెలివైన నిర్ణయం

మన హీరోల్లో నాగార్జునది డిఫరెంట్ స్టైల్. పాత్రల ఎంపికలో మొహమాటం లేకుండా ఏ విధంగా వ్యవహరిస్తారో, తన చిత్రాల విడుదల సమయంలో కూడా అంతే తెలివిగా వ్యవహరిస్తారు. ఇతర హీరోల చిత్రాలు విడుదల కాని సమయంలో తన చిత్రాలు రిలీజ్ అయ్యేలా చూసుకుంటాడు. సంక్రాంతినాడు చిత్రం రిలీజ్ చేస్తే హిట్ అవుతుందని మన హీరోల సెంటిమెంట్. కానీ నాగార్జున మాత్రం తన చిత్రాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్రాంతినాడు గానీ, వేసవి సెలవుల్లోకానీ విడుదల కావడానికి ఇష్టపడడు. వేరే హీరోల చిత్రాలు పోటీ లేకుండా తన చిత్రాలు విడుదల కావడానికి ఇష్టపడతాడు. సంతోషం, మన్మథుడు చిత్రాల విజయమే నాగార్జున అంచనాలను నిదర్శనం. ఈ వేసవికాలంలో చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్‌లు నటించిన భారీ చిత్రాలు విడుదల కాబోతున్నాయి. ఈ వరుసలో నాగార్జున చిత్రం లేకపోవడం గమనించదగ్గ అంశం. వేసవి సెలవుల అనంతరమే 'శివమణి' చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాడు. దటీజ్ నాగార్జున!

తరువాత మార్కెట్‌కి వెళ్లడం, కిచెన్‌లో కోడలితో కబుర్లు చెబుతూ ప్లేట్లు కడిగి కూరగాయలు తరగడం, వద్దు వద్దు అంటూనే కోడలు మామగారితో పనులు చేయించుకోవడం, పైగా ఆయన తన పెన్షన్ అంతా కోడలి చేతిలో పోయడం...ఇదంతా శాంతమ్మకు దిగ్భ్రాంతిగా ఉంది.

ఏం మనిషి ఈయన! మగతనం ఉండొద్దూ! మామగారి హోదా నిలపవద్దూ!

★★★

మూడోరోజున హఠాత్తుగా రామయ్యగారి కూతురు పద్మ వచ్చింది పెద్ద సూట్‌కేసుతో కొన్నాళ్ళు పుట్టింట ఉండి విశ్రాంతి తీసుకుందామని.

తీరా ఇంటిలో కొత్త ముఖాలు కనిపించడంతో వదినను కిచెన్‌లోకి లాక్కుపోయి "నేను ఉండడం వీలవుతుందా వదినా? ఇబ్బంది లేదుకదా!" బేలగా అడిగింది.

"అదేమిటి పద్మా! పరాయిదానిలా అడుగుతున్నావ్. ఈ ఇంట్లో ప్రథమ స్థానం నీదే. నీ తరువాతనే ఎవరైనా. నీ ఇష్టం వచ్చినంత కాలం ఉండు" అంటున్న వదినను చటుక్కున కౌగలించుకుని బుగ్గ మీద ముద్దులు కురిపిస్తూ "మా మంచి వదిన" అంది పద్మ మురిపెంగా.

"నీ అంత మంచి ఆడపడుచులున్న వదినలెప్పుడూ మంచివాళ్ళే" ఆమె బుగ్గలు పుణికింది లక్ష్మి.

వాళ్ళ అన్యోన్యత చూసి మురిసిపోతూ "సర్టిఫికెట్లన్నీ మీకేనా? నాకు ఒక్కటీ లేదా?" నవ్వాడు రామయ్య.

"రాముడు మంచి బాలుడు అని తరతరాలుగా వస్తున్న సర్టిఫికెట్ మీకుంది మామయ్యా. దాని ముందు మావి చిత్తు కాగితాలే!"

అందరూ కిలకిలా నవ్వుకుంటూ ఉండగా

కిటికీలోంచి ఆ దృశ్యాన్ని చూసిన ఈశ్వర్రావు, శాంతమ్మలకు ఏదో జీవన సూత్రం అర్థం అయీ అవనట్టు తోచింది.

★★★

వారంరోజులు గడిచాక 'మా సంగతేం చేశావ'ని మిత్రుడిని అడిగాడు ఈశ్వర్రావు.

"కొంత కాలం మీరు అద్దె ఇంటిలో వేరే వుండి కష్టనష్టాలు, సుఖదుఃఖాలు అనుభవించాక అప్పుడాలోచిద్దాంలే" అనేశాడు రామయ్య.

ఆ సలహా నచ్చని శాంతమ్మ వారంరోజుల బలవంతపు శాంతానికి మంగళం పాడి "నువ్వేం మగాడివయ్యా. కోడలు పాదాలు నాకేవాడివి, నౌకరులాగా పడివున్నవాడివి. ఇంతకన్నా గొప్ప సలహా ఏం ఇస్తావులే" అని ఆయనమీద ఏడ్చుకుపడింది.

కళ్ళు మూసుకుని ఆమె వాగ్ధాటిని భరించిన రామయ్య మిత్రునివైపు తిరిగి కళ్ళు తెరిచి "నీ సమస్యకు అసలు కారణం అర్థం అయిందా ఈశ్వరా?" అని అడిగాడు.

అయోమయంగా ముఖం పెట్టాడు ఈశ్వర్రావు.

"నీ సమస్యకు అసలు కారణం నీ కొడుకూ కాదు నీ కోడలూ కాదు. నీ భార్య, ఆమె నోటి దురుసు. అతిధులుగా నా ఇంటికొచ్చి నా ఇంట్లో తింటూ సంస్కారం లేకుండా ఆమె నన్నే తిడుతోంది. ఇంక కోడల్ని ఎంత వేపుకు తింటున్నదో కదా!"

శాంతమ్మ తల వాలిపోయింది. ఈశ్వర్రావుకి సిగ్గుగా వుంది.

మిత్రుని భుజం మీద అనునయంగా చేయివేసి "ఈశ్వరా! ఆఫీసులో రిటైర్ అయిన మాదిరిగానే ప్రతివారూ ఇంటిలో కూడా హుందాగా రిటైర్ అవడం నేర్చుకోవాలిరా. రిటైర్ అయ్యాక ఆఫీసుకెళ్లి అధికారం చెలాయించలేము. అలాగే ఇంటిలో కూడా అధికారం చెలాయించడం మానేసి కొడుకూ, కోడలుతో సఖ్యంగా ఉండడం నేర్చుకోవాలి. మన పూర్వీకులు ఎంతో ఆలోచించి ఒక వయసు దాటిన వాళ్లంతా వానప్రస్థాశ్రమం స్వీకరించాలని చెప్పారు. ఈ రోజుల్లో మనం అడవులకూ, ఆశ్రమాలకూ వెళ్లలేం. కానీ ఆనాటి ఋషుల మాదిరిగా సంసారం పట్ల అంటీ ముట్టనట్టు వుంటూ బిడ్డలకు పూర్తి స్వేచ్ఛా స్వతంత్రాలివ్వాలి" అన్నాడు.

తను చెబుతున్నది వాళ్ల తలలోకి ఎక్కుతున్నదా లేదా అని కాసేపాగి-

"నేను చేస్తున్నదదే. కొడుకు నన్ను తగలేస్తాడన్న బాధలేదు. తగలేసినా నా పెన్షన్‌తో హాయిగా బ్రతకగలను. నా కూతురికి ఈ విధంగా మర్యాదలు జరపమని నేనెప్పుడూ కొడుకుని ఆదేశించను. ఎందుకంటే ఇంటికొచ్చిన వాళ్లకి తగిన మర్యాద చేయకపోతే పోయేది వాడి పరువే. సాటి మనిషిగా భావించి కోడలికి నేను ఇంటి పనుల్లో సాయం చేస్తుంటే నన్నొక నౌకరుగా జమ కట్టింది నీ భార్య. నా కొడుకూ కోడలూ, కూతురు నన్నెంతగా గౌరవిస్తున్నారో, వాళ్లెంత అన్యోన్యంగా వుంటున్నారో మీరూ చూసారు. ఈ వయసులో నాకింతకంటే ఏం కావాలి? మీరు కూడా నాలాగ ఉండడానికి ప్రయత్నించండి. అద్దె ఇంటిలో మిమ్మల్ని మీరు సంస్కరించుకోవడానికి ప్రయత్నించండి" తన ఉద్దేశ్యాన్ని స్పష్టం చేసాడు రామయ్య.

కాసేపు ఆలోచించి చివరకు వేరే అద్దె ఇంటిలో ఉండడానికే నిర్ణయించాడు ఈశ్వర్రావు. రిటైర్ అయ్యాక మొదటిసారిగా స్వంత నిర్ణయం.

★

